క్లుప్తంగా

చెక్‌పోస్ట్ తనిఖీ



బీవీపాళెం చెక్‌పోస్టులో సిబ్బందికి సూచనలు ఇస్తున్న అరుణారావు

తడ: సెబ్ జాయింట్ కమిషనర్ బి.అరుణారావు మంగళవారం తమిళనాడు సరిహద్దుల్లోని బీవీ పాళెం చెక్‌పోస్టులోని ఎస్‌ఈబీ హెడ్‌క్వార్టర్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రా నుంచి తమిళనాడుకు రాకపోకలు సాగించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట హెడ్ క్వార్టర్స్ ఏఈఎస్ జి.నరసింహారావు, ఎస్‌ఈబీ ఏఈఎస్ జె.రమేష్ ఉన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి



ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

పెళ్లకూరు: వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అన్నపూర్ణరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పనుల సమయంలో కూలీలకు తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నీడ కోసం టార్పాలిన్ పట్టలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం క్షేత్ర సహాయకులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఏపీఓ దయానంద్, జేఈ భాస్కర్‌రావు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం



గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజువీధిలో వెలసిన కల్యాణ వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన సేవా సమితి నిర్వాహకులు మునిమోహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డి, ధనలక్ష్మి ఉభయదారులుగా వ్యవహరించారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ



పండ్లు, రొట్టెలు, దుస్తులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాన్పుల వార్డులోని బాలింతలకు పండ్లు, రొట్టెలు, శిశువులకు దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ సీనియర్ సభ్యుడు మురళీనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు లయన్స్‌క్లబ్ ముందుంటుందని తెలిపారు. ప్రతి నెలా దాతల సహకారంతో రోగులకు చేయూత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

ఓజిలి: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజన అన్నారు. ఓజిలి బీసీ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నారుల కొలతలను ఎప్పటికప్పుడు తీసి రికార్డులలో నమోదు చేయాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈమె వెంట కార్యకర్త శ్యామల ఉన్నారు.

24న గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్

చిల్లకూరు : డాక్టర బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కోసం ఇటీవల పరీక్షలు రాసి సీట్లు రాని వారి కోసం ఈ నెల 24న చిల్లకూరులోని బాలుర గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మీరా సాహెబ్ తెలిపారు. చిల్లకూరు, నాయుడుపేట, కోట, వాకాడు మండలాల్లోని బాలుర పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షలో సీట్లకు ఎంపికై బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న వారు, సీట్లు రాకుండా మొదటి ప్రాధాన్యతలో ఉన్న వారు 24న జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

గాయపడ్డ వలస కూలీ మృతి

పెళ్లకూరు: పెన్నేపల్లిలోని ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో ప్రమాదానికి గురై గాయపడ్డ కూలీ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. బిహార్ రాష్ట్రం, లోహతాస్ జిల్లాకు చెందిన చెందిన పరమేష్‌కుమార్(21) అగర్వాల్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఈనెల 13న ఫ్యాక్టరీలో ఐరన్ లిక్విడ్ మెటల్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకున్న ప్రమాదంలో పరమేష్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

ఆశీర్వదించండి.. సేవకుడిలా పనిచేస్తా

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- సచివాలయాలతో ఇంటి వద్దకే పాలన
- సంక్షేమానికి చిరునామా సీఎం జగనన్న



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి పూలతో స్వాగతం పలుకుతున్న రాగనరామాపురం మహిళలు

సైదాపురం: 'పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఆయన బాటలో నడుస్తూ సేవ చేయడానికి మీ ముందుకు వచ్చాను. ఎన్నికల్లో ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తా' అని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం సైదాపురం మండలంలోని రాగనరామాపురం, తిప్పిరెడ్డిపల్లి, తోకలపూడి, సముద్రాలవారి కండ్రిగ, లింగసముద్రం గ్రామాల్లో ప్రచారం చేశారు. రాగనరామాపురం చేరుకున్న ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకుడు మధు ఆధ్వర్యంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతి పట్టారు. లింగసముద్రంలో సర్పంచ్ వరప్రసాద్‌రాజు సారథ్యంలో అపూర్వ స్వాగతం లభించింది. తోకలపూడిలో హరియాదవ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న సచివాలయాలతో ఇళ్ల వద్దకే పరిపాలన తీసుకువచ్చారని తెలిపారు. అనేక పథకాలు అమలుచేసి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సేవలు అందించారని తెలిపారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చారని గుర్తు చేశారు. రెండేళ్ల కరోనా మహమ్మారి పట్టి పీడించినా పేదలకు ఇబ్బంది కలుగకుండా వైద్యం అందించారని గుర్తు చేశారు. సంక్షేమ పరిపాలన మళ్లీ రావాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

మండుటెండలను లెక్కచేయకుండా..

మండలంలో ప్రచారానికి వచ్చిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఎండలను సైతం లెక్కచేయకుండా రోడ్ షోలలో పాల్గొన్నారు. మండల కన్వీనర్ రవికుమార్, వి.ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కె మోహన్‌రావు, జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, లింగసముద్రం, రాగనరామాపురం సర్పంచులు వరప్రసాద్‌రాజు, ఉసా నరసమ్మ, నేతలు రామ్ గోపాల్‌రెడ్డి, బండి వెంకటేశ్వర్లురెడ్డి, రాఘవరెడ్డి, మాలకొండారెడ్డి, అబ్బిరాజు, ఉసామధు, మల్లిశెట్టి మధు, చిట్టిబాబు, కొండయ్య, పెంచలనరసయ్య, నరసింహం, హరి, మహేశ్, నగేష్, కృష్ణయ్య, వెంకటసుబ్బరాజు, శివశంకర్‌రాజు, యల్లంరాజు వెంకటసుబ్బరాజు, దాసరిరాజు రామకృష్ణమరాజు, ఏటూరి వెంకటేశ్వర్లు, పి పుల్లయ్య, తాళ్లూరు జయరామయ్య, సునీల్, ఏడుకొండలు, శ్రీధర్, దాసరిరాజు వెంకటేశ్వర్లు, వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



తిప్పిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న నేదురుమల్లి

నేడు రాపూరులో నేదురుమల్లి ప్రచారం

రాపూరు: నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం రాపూరు మండలంలో ప్రచారం చేస్తారని పార్టీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు తెగచర్ల, 10 గంటలకు గోనుపల్లి, 12 గంటలకు పెనుబర్తి, 4 గంటలకు ఆకలివలస, 5.30 గంటలకు గుండవోలు, 6.30కి ఏపూరు గ్రామాల్లో రోడ్డు షో ఉంటుందని పేర్కొన్నారు.

విజయీ భవ

నేదురుమల్లి రామ్‌కుమర్‌రెడ్డిని విజయీ భవ అని రాగన రామాపురం గిరిజన కాలనీకి చెందిన చిట్టేటి వీరరాఘవయ్య (95) ఆశీర్వదించారు. ప్రచారంలో భాగంగా నేదురుమల్లి వృద్ధుడిని పలకరించారు. 'నీవు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కొడుకువా.. తప్పక విజయం సాధిస్తావు.. నా ఓటు కూడా నీకే, నేను ఈ సారి కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తాను. సీఎంగా జగనయ్య అవుతారు' అని దీవెనలు అందించారు.



జగనన్నను మళ్లీ ఆదరించండి



మేరిగ మురళీధర్, నాయకులకు ఘనస్వాగతం పలుకుతున్న స్థానికులు

- మరింత మెరుగైన పాలన అందిస్తాం
- గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

కోట: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతోపాటు మరెన్నో పనులు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డితో కలిసి కొత్తపట్నం, సిద్ధవరం, కర్లపూడి, వంజివాక, అల్లంపాడు, పుచ్చలపల్లి పంచాయతీల్లో ప్రచారం చేశారు. వారికి ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జనరంజక పరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒకవైపు, మోసపూరిత హామీలతో మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు కూటమికట్టిన చంద్రబాబు మరోవైపు ఉన్నారని తెలిపారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఒక్కటంటే ఒక్కటైనా మంచి పని చేశాడా అని నిలదీశారు. ఎన్నికల్లో మాత్రమే పేదలు కనిపిస్తారని, తర్వాత పెత్తందార్లకు ఊడిగం చేస్తాడని ఆరోపించారు. సంక్షేమ పథకాలన్నీ మళ్లీ అమలుకావాలంటే జగనన్న రావాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

క్రిస్ సిటీ ఏర్పాటు చేస్తాం

తమను గెలిపిస్తే కోట మండలం తీరప్రాంతంలోని సెజ్‌లో క్రిస్ సిటీ ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామన్నారు. భూసమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తోళ్ల పరిశ్రమను ఈ ప్రాంతానికి రాకుండా అడ్డుకున్నామన్నారు. ఇక్కడ ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో క్రిస్ సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే జగనన్న చేతులమీదుగా క్రిస్ సిటీకి శంకుస్థాపన చేస్తామన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే కలలో కూడా క్రిస్ సిటీ ఏర్పాటుకాదని వివరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్ కుమార్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ శేషయ్య, జెడ్పీటీసీ కోటయ్య, రమణారెడ్డి, చెంచురాఘవరెడ్డి, నరమాల రమణయ్య, మధుసూదన్‌రెడ్డి, రాధాక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

25 మంది వలంటీర్ల రాజీనామా

నాయుడుపేటటౌన్: పార్టీలకు అతీతంగా సేవలందిస్తున్న వలంటీర్లపై టీడీపీ, జనసేన నేతలు తరచూ మాటలతో వేధింపులకు గురిచేస్తుండడంతో స్థానిక పురపాలక సంఘ పరిధిలోని 25 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. పట్టణంలోని తుమ్మూరు, భరత్‌నగర్ సచివాలయాలకు సంబంధించి 25 మంది వలంటీర్లు వారి రాజీనామా పత్రాలను మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మికి అందజేశారు. అనంతరం వలంటీర్లు స్థానిక వైఎస్సార్‌సీపీ రైతు విభాగా రాష్ట్ర కార్యాదర్శి కామిరెడ్డి మోహన్‌రెడ్డి, యువజన విభాగ పట్టణ అధ్యక్షుడు పాలేటి నాగార్జున, విద్యార్థి విభాగ నాయకులు మేర్లపాక వెంకటేష్‌ను కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు వలంటీర్లు తమ మద్దతు తెలిపారు.

ఏడుగురు వలంటీర్లు రాజీనామా

కలువాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధికి చెందిన ముగ్గురు, తోపుగుంట సచివాలయం పరిధిలోని నలుగురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ప్రభాకర్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నేతలు చేస్తున్న ఆరోపణలతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్టు తెలిపారు. సోమవారం ఉయ్యాలపల్లి సచివాలయం పరిధిలోని 8 మంది, బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధిలోని 11 మంది రాజీనామా చేశారు.



రాజీనామా పత్రాలను అందించిన వలంటీర్లు

నేదురుమల్లిని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు



నేదురుమల్లిని కలిసిన ఆవుల భగీరథ, సుకన్య

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం వెంకటగిరి 17వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ ఆవుల భగీరథ, ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ ఆవుల సుకన్య కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

కట్టువాపల్లిలో వైద్యశిబిరం

దొరవారిసత్రం: కట్టువాపల్లిలోని ఎస్సీ కాలనీలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. సాక్షి దిన పత్రికలో ×కట్టువాపల్లి ఎస్సీ కాలనీలో ప్రబలిన జ్వరాలు× అనే వార్త ప్రచురితం కావడంతో డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య స్పందించి ఎస్సీ కాలనీలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 57 మందికి డాక్టర్ చంద్రకళ వైద్యపరీక్షలు చేశారు. కొందమందిని రక్తపరీక్షల కోసం డీవీ సత్రం పీహెచ్‌సీకి తరలించారు. సూపర్‌వైజర్ కిరణ్, వైద్యసిబ్బంది వెంకటయ్య, జ్ఞానేశ్వరి, వజ్రమ్మ, మహాలక్ష్మమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సాక్షి ఎఫెక్ట్..



శిబిరంలో వైద్య పరీక్షలు

కూలీల సంఖ్య పెంచండి

చిల్లకూరు : ఉపాధి పనుల్లో కూలీలను పెంచాలని ఏపీవో గిరి ఆదేశించారు. ఆయన మంగళవారం క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రూ.270 నుంచి రూ.300 వరకు కూలి గిట్టుబాటయ్యేలా పని కల్పించాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం ఆరు నుంచి పది గంటల వరకు పని చేసుకోవాలన్నారు. మండలంలో ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో 2,900 మంది పనిచేస్తున్నారని తెలిపారు. ఆ సంఖ్యను 5 వేలకు పెంచాలన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

చిల్లకూరు : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నోడల్ అధికారి కాంచన, ఎంఈవో సనత్ కుమార్ తెలిపారు. వారు మంగళవారం అధికారులు, విద్యార్థులతో కలిసి చిల్లకూరులో అవగాహన ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమన్నారు. ఓటుతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే అకాశం ఉందన్నారు. ఎన్నికల సమయంలో మద్యం, నగదు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్లో మానవ హారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రఫూఫ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, ఆర్ఐ రమ్యస్వాతి, వీఆర్వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జింకను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

కోట : మండలంలోని చిట్టేడులో మంగళవారం బావిలో పడిన జింకను అగ్నిమాపక శాఖ సిబ్బంది కాపాడారు. అటవీ ప్రాంతం నుంచి జింక నీటి కోసం గ్రామ సమీపంలోకి వచ్చింది. దానిపై కుక్కలు దాడికి దిగడంతో బావిలో పడిపోయింది. దీనిని గమనించిన స్థానికులు కోట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక అధికారి హరీష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని జింకను కాపాడి అటవీశాఖ అధికారుల సూచనల మేరకు అటవీ ప్రాంతంలో వదలిపెట్టారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

రాపూరు: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందిస్తే ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అగ్నిమాపక అధికారి కుప్పయ్య తెలిపారు. అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాపూరు సిద్ధలయ్య సెంటర్ వద్ద గ్యాస్ వినియోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్ : అగ్నిప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపకశాఖ అధికారి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ కాలనీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మహిళలు వంట చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకశాఖ అధికారి కె.శ్యామ్‌బాబు సూచించారు. మంగళవారం మేనకూరులో అగ్నిప్రమాదాలపై మాక్‌డ్రిల్‌గా చేశారు. ప్రమాదం జరిగితే 100కు లేదా 101కుఫోన్ చేయాలన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

చిల్లకూరు : తమ్మినపట్నం గ్రామంలోని చోళుల కాలంలో నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో జానకమ్మ తెలిపారు. ఉదయం నిత్య కొలువు, నిత్య హోమం, బలిహరణం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీతారాముల కల్యాణం సందర్భంగా విజయవాడకు చెందిన నోరి కోదండ రామ్ వ్యాఖ్యానం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గజవాహన సేవ, గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

దక్కిలి : పేదల పక్షపాతి సీఎం జగన్‌ను మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి కోరారు. వారు మంగళవారం మాధవయ్యపాళెం, దేవులపల్లిలో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పతకాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కిందన్నారు. పేదలకు మంచి జరగాలంటే మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎం నారాయణరెడ్డి, జీ శ్రీహరి రెడ్డి, ఓ బాబురెడ్డి, జయరామిరెడ్డి, సీహెచ్ సుబ్బారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శివమోహన్‌రెడ్డి, ఎస్ చెంచయ్య, కే శ్రీనివాసులు, పెంచలయ్య, జీ దశరథరామిరెడ్డి, బాలకృష్ణయ్య, ఎం రమణయ్య, వెంకటరామయ్య, పీ భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాధవయ్యపాళెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం



బ్రాహ్మణపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



వెంకటగిరి: 12వ వార్డులో ప్రచారం చేస్తున్న పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ తదితరులు

కలువాయి: వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం బ్రాహ్మణపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ మంగలి పెంచలమ్మ, నాయకులు చల్లా రాఘవరెడ్డి, చల్లా రమణారెడ్డి, షేక్ రఫీ, గోపిదేశిపుల్లయ్య, చిన్నయ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఆదేవిధంగా వెంకటరెడ్డిపల్లిలో జేసీఎస్ మండల కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ ఇంటింటా ప్రచారం చేశారు. వారు పొందిన పథకాల లబ్ధిని, గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పేదల ప్రభుత్వాన్ని మరోసారి నాయకులు పోతల సుబ్బరాయుడు, పొంకు శ్రీనివాసులు, దేవిరెడ్డి సురేష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి మున్సిపాలిటీలో..

వెంకటగిరి రూరల్ : మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కౌన్సిలర్లు తుపాటి సుజాత, మాడా జానకిరామయ్య కోరారు. వారు మంగళవారం తంగా పేచీరాజ్, మల్లిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, సోమ గోపాలకృష్ణ, షేక్ వహిదాతో కలిసి వెంకటగిరి మున్సిపాలిటీలోని 2, 6, 7, 8, 12, 19 వార్డుల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, తూపాటి చెంచయ్య, తూపాటి చెంచరత్నం, రొంటాల చిన్నా, బాలాజీ, పరమేశ్వరయ్య, చంద్రశేఖర్, పార్వతమ్మ, సుకుమార్, గురువారెడ్డి, రాజారెడ్డి, శంకర్‌రెడ్డి, ఆంజనేయులు, ఆనంద్, శాతరాసి దామోదర్, జీవన్ కుమార్, కృష్ణప్ప, రాజా అడపాల ప్రసాద్, నాగబాబు, జి సుబ్రమణ్యం, మంగమ్మ, ఆలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కపట కూటమికి ఎన్నికల్లో ఓటమి తథ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగా ఎదుర్కొనే దమ్ములేక ప్రతిపక్ష పార్టీలన్నీ కూటమిగా ఏర్పడ్డాయని, కపట కూటమికి ఎన్నికల్లో ఓటమి తథ్యమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సిద్ధం సభల ద్వారా సీఎంకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక చంద్రబాబు ఆవేశానికి గురై టీడీపీ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. కుట్రలో భాగంగానే జగనన్నపై రాయితో దాడి చేయించారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు ఓటుతో జగనన్నను మరోసారి సీఎంని చేయాలని కోరారు.

టీడీపీ అభ్యర్థి సొంత నిర్ణయాలు తీసుకోగలరా?

వెంకటగిరిలో కూటమి ఉమ్మడి అభ్యర్థులు మాదిరిగా ముగ్గురు వ్యవహరిస్తున్నారని, దీంతో ప్రజలు ఎవరి దగ్గరకు వెళ్లాలో అయోమయం చెందుతున్నారని తెలిపారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే కుమార్తె లక్ష్మిసాయి ప్రియాకు రాజకీయ పరిజ్ఞానం లేదన్నారు. ఆమె సొంతంగా నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నట్టు వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, పట్టణ కన్వీనర్ జీ.ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, విప్ పీ.లక్ష్మి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర కార్యదర్శి మాడా జానకీరామయ్య, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి యస్థానిబాషా పాల్గొన్నారు.

25న నామినేషన్ దాఖలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 25వ తేదీన ఉదయం 11- 12 గంటల మధ్య వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిలో వెంకటగిరి 14 ఏళ్లు వెనుకంజలో ఉందని, ఎన్నికల అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వెంకటగిరి రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కలిమిలి రాంప్రసాద్ సేవలు పార్టీకి ఎంతో అవసరమన్నారు. ఆయనకు సముచిత స్థానం ఇస్తామన్నారు.

మంచి చేసిన వారికి పట్టం కట్టండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

బాలాయపల్లి(సైదాపురం) : మీకు అన్నివిధాలా మంచి చేసిన వారికి ఎన్నికల్లో పట్టం కట్టాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి సూచించారు. ఆమె మంగళవారం బాలాయపల్లి మండలంలోని కోటంబేడు, ఎండికండ్రి, పెరిమిడి, బొల్లవారిపాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఆమె మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అందించారని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెందోటి మధురెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి తళ్లూరు వెంకటబంగారు ప్రసాద్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కాటూరు రామతులసి, నాయకులు వెంకటరమణారెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, గోపాల్‌యాదవ్, విజయ, చెరుకూరు బాబు, కృష్ణమనాయుడు, జనార్ధన్‌రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, గురవారెడ్డి, సిద్ధయ్య పాల్గొన్నారు.